నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

మంగళవారం 7 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 7, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 12




కుకునూరుపల్లిలో బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

## ప్రతిపక్షాల డిపాజిట్లు గల్లంతు ఖాయం

8

- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి
- కుకునూరుపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం
- పెద్దఎత్తున పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

కోహెడ మండలం వరికోలులో బీఆర్‌ఎస్ అభ్యర్థి సతీశ్ కుమార్‌కు గొర్రెపిల్లను బహూకరిస్తున్న గొల్లకురుమలు



## అభివృద్ధికి పట్టం కట్టండి

3

- బీఆర్‌ఎస్ హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీశ్‌కుమార్
- కోహెడ మండలంలో ఎన్నికల ప్రచారం
- ఎమ్మెల్యేకు హారతులు ఇచ్చి బ్రహ్మరథం పట్టిన మహిళలు
- గులాబీవనమైన గ్రామాలు





ఎన్నికలు ఏవైనా సిద్దిపేటలో ఎగిరేది బీఆర్‌ఎస్ జెండానే

# గులాబీ కంచుకోట


మధ్య పేజీల్లో..


- 1952లో సిద్దిపేట నియోజకవర్గం ఏర్పాటు
- 1985లో తొలిసారిగా కేసీఆర్ ఎమ్మెల్యేగా ఎన్నిక



- 2004 ఉపఎన్నిక నుంచి హరీశ్‌రావు అడ్డా
- సిద్దిపేట నుంచి కేసీఆర్, హరీశ్‌రావు డబుల్ హ్యాట్రిక్
- ఏడోసారి బరిలోకి దిగుతున్న మంత్రి హరీశ్‌రావు
- ఈ ఎన్నికల్లో 1.50 లక్షల మెజార్టీ లక్ష్యంగా పనిచేస్తున్న శ్రేణులు
- నిత్యం అందుబాటులో ఉండే నేతకు పట్టం కడుతున్న ప్రజలు
- సిద్దిపేటలో ప్రత్యర్థులకు డిపాజిట్లు దక్కడం కష్టం

**ఉద్యమాల పురిటిగడ్డ.. అభివృద్ధి పూదోట..** గులాబీ కంచుకోట సిద్దిపేట. ఎన్నికలు ఏవైనా ఇక్కడ ఎగిరేది గులాబీ జెండానే. 1952లో సిద్దిపేట నియోజకవర్గం ఏర్పాటైంది. మొదటి ఎమ్మెల్యే పీడీఎఫ్ పార్టీ తరఫున పోటీచేసిన ఎడ్ల గురువారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి రాజేశ్వర్‌రావుపై విజయం సాధించారు. ఆ తర్వాత గులాబీ అధినేత, సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ఆరుసార్లు ఇక్కడ ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. కమ్యూనిస్టు పార్టీ ప్రభావం ఉన్నప్పటికీ తర్వాత సిద్దిపేట నియోజకవర్గం కేసీఆర్ చేతిలోకి వెళ్లిపోయింది. కేసీఆర్ ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి ఆయనకు ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మంత్రి హరీశ్‌రావు ఇక్కడి నుంచి ఏడోసారి బరిలోకి దిగుతున్నారు. ప్రత్యర్థుల డిపాజిట్లు కొల్లగొట్టే విధంగా తన రాజకీయ చతురతతో ఎన్నికల బరిలో ఆయన దూసుకుపోతున్నారు. ఈసారి లక్షా యాభై వేల ఓట్ల మెజార్టీ సాధించాలనే లక్ష్యంగా బీఆర్‌ఎస్ శ్రేణులు పనిచేస్తున్నాయి. నిత్యం అందుబాటులో ఉండే నేతకు ఇక్కడి ప్రజలు పట్టం కడుతుండగా.. ప్రతి ఎన్నికల్లో ప్రత్యర్థులు డిపాజిట్లు కాపాడుకోవడానికే కష్టాలు పడుతున్నారు.

*– సిద్దిపేట, నవంబర్ 6 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



సిద్దిపేటలో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న వాసుదేవరెడ్డి

## కేసీఆర్‌కు అండగా ఉంటాం..

8

- దివ్యాంగులను గుర్తించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే
- ఆత్మవిశ్వాసం నింపిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం
- అండగా ఉన్న సర్కారుకు సంపూర్ణ మద్దతు
- రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి
- సిద్దిపేటలో నియోజకవర్గ దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం
- సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ దివ్యాంగుల తీర్మానం

**దివ్యాంగులను గుర్తించిన** సీఎం కేసీఆర్‌కు అండగా ఉంటామని రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి అన్నారు. సిద్దిపేట కొండ మల్లయ్య గార్డెన్‌లో సోమవారం నియోజకవర్గ దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి, మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ దివ్యాంగులు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో దివ్యాంగుల బతుకులు దుర్భరంగా ఉండేవని..తెలంగాణ వచ్చిన తర్వాత పింఛన్ పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. దివ్యాంగులకు సబ్సిడీపై రుణాలు ఇచ్చింది ముఖ్యమంత్రి కేసీఆరేనని గుర్తుచేశారు. రాష్ట్రంలో హరీశ్‌రావుకు భారీ మెజార్టీ ఇద్దామని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. *– సిద్దిపేట, నవంబర్ 6*

## ఆశీర్వదించండి



హనుమతండాలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

7

- తండాలను పంచాయతీలుగా చేసిన ఘనత ముఖ్యమంత్రిదే
- ముచ్చటగా మూడోసారి కేసీఆరే సీఎం
- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సంక్షేమ పథకాల జాడేది
- సిద్దిపేట సరసన జనగామను నిలబెడతా
- జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- ధూళిమిట్ట మండలంలో ఎన్నికల ప్రచారం